# శశికి...

"మంత్రి శంకర్"

శశీ......!

పోస్టుజవాబ్ ఉత్తరం చేతికిస్తూనే, నాకెక్కడిదబ్బా జాబు అని ఆశ్చర్యపోతావు కదూ ...?

నిజమే పాపం నీబోటి అనాథులకు యెవరు వ్రాస్తారు జాబులు? నీ నొసటివ్రాత అలాగుంటే యేం చేయాలి? నీభర్త పోయి ఆరుమాసాలకు పైబడుతూంది కదూ?...అంటారుకానీ ఆ దేవుని కరుణాత్ముడని. అంత కఠినాత్ముడే లేడని నా వూహ. కాకపోతే పెళ్ళయీ కాకుండానే భర్త పోవడమేం?

శశీ నీవు దురదృష్టురాలవే పాపం. నీవు ఆ లోలకులు వేసుకొని, ఆ క్రింటెక్స్‌వాయిల్ చీర గట్టి, జడలుగా జడవేసినప్పట్లో యెంత అందంగా వుండేదానివో తెలుసా? నీ ముఖానికంతా ఆ కుంకుమచుక్క యెంత కళగావుండేదో తెలుసా? నీవు నవ్వుతూ మాట్లాడుతూంటే నిన్ను చూస్తూనే యెన్నిగంటలైనా గడిపేద్దామనిపించేది...పాపం నీకు మల్లెపూలంటే చాలా యిష్టంకదూ? ఔను నాకుమాత్రం తెలియదూ యింటిముందుకు గంపతో మల్లెపూలొస్తే మీవారిని కొనేవరకూ వొదిలేదానివి కాదు, పాపం ఆ తహశీల్‌దారుగారమ్మాయి రోజూ నీకు గులాబిపూలు పంపుతూండేదికదూ? పాపం నీవంటే ఆ పిల్లకు యెంత యిష్టమనుకొన్నావ్.

నీభర్త పోయినతర్వాత నిన్ను వొక్కమారే చూడగలిగా. నిన్ను చూస్తూనే యెంత వ్యసనమైందో చెప్పాలా? ఆ నల్లనిచీర కట్టుకొని, ఏవిధమైన ఆభరణాలు లేకపోగా పూలుగానీ, కుంకుమగానీ లేని నీ మొహంచూచి యెంత దుఃఖపడ్డానో? నవ్వుతూ పలకరించాల్సినదానివి యేడుస్తూ యెదురైతే నాకుమాత్రం దుఃఖంరాదూ? నీకుచూస్తే పద్దెదుయేళ్ళయినా లేవు. ఇంత పసిప్రాయంలో పెళ్లికావడమూ, పతిపోవడమూ రెండూ జరిగాయంటే యెవ్వరికి మాత్రం దుఃఖంరాదు?

శశీ... నాకు నీవంటే యెంత ఇష్టమో నీకు మాత్రం తెలియదూ? నీ క్షేమంకోరి నేనిచ్చే సలహా అంగీకరిస్తే నీకూ నాకూ యెంత సంతోషమో తెలుసా? నాసలహా తీసుకొనేముందు ఒకమాట...

"ఇతరుల సలహాలకుగానీ, ఉద్దేశాలకుగానీ లోబడి నీ ఆనందాన్ని పాడుచేసుకొంటే నిన్ను అవివేకి అనడానికి ఆధారాలున్నాయ్" అంటూ ఒక ఆంగ్లకవిమహాశయుడు చెప్పిన వాక్యాల్లో విలువ గ్రహించుకో...

నీ వయస్సుకు నీవు సర్వసుఖాలు త్యజించి విధవగా నున్నావంటే నాకెంత మనస్సు క్షోభపడుతూందో తెలుసా?

నేనో మాటంటాను ... మా అన్నయ్యను చూచావు కనూ? నీ కిష్టమయితే అతన్ని మళ్ళీ పెళ్ళిచేసుకో...

విధవకేమిటి మళ్ళీ పెళ్ళనా నీ సంశయం?

నీవు మాత్రం మనిషివి కాదూ? అందరి యౌవనవతులకులాగే నీకు మాత్రం వాంఛలుండవూ? వారి హృదయాల్లో లాగే నీ హృదయంలో తలంపులుండవూ? మరేమిటి భేదం? నీకూ వారికీ, ఈ ఆచారాలన్నీ బూతులంటే నమ్మవూ? నీకు అవసరమైతే నా దగ్గరుండే "సంఘం" అనే పుస్తకం పంపుతా, ఆమూలాగ్రంగా చదివావా? నీకే అర్థమవుతుంది. సంఘం చేసే అన్యాయాలూ పెద్దలు జేసిన కృత్రిమచట్టాలూ, ఒక్కటనేం? సంఘం జేసే దురాచారాలన్నీ స్పష్టమౌతాయి.

మరీ యోచిస్తున్నావా మేం బ్రాహ్మలమనీ, మీరు ఇతర తెగవారనీ, ఆ భేదాలే వదిలేయ్. మానవులంతా ఒక జాతికి చెందినవారేననీ, వృత్తులను బట్టి కులభేదాలు కలిగాయనీ ఆ మాత్రం గ్రహించలేవూ?

సంఘం వెలివేస్తుందనా భయం? ఆ పిచ్చి భ్రాంతులన్నీ వదలిపెట్టేయ్. వెలివేస్తే మించి పోయిందేం? నీవూ నీ ప్రేమికుడూ సంతోషంగా వుండకూడదని వారిస్తుందా సంఘం.

ఐతే పెద్దల అభిప్రాయాలు అర్థంలేనివేనా? అని వాదిస్తావా? అడగాల్సి ప్రశ్న. ఒక్క ఉదాహరణ యోచించుకో, చలికాలంలో స్వెటరు వేసుకొని. స్కార్ఫ్ చుట్టి రగ్గు కప్పుకొని పడుకుంటే అనుకూలంగా వుంటుంది. ఆ డ్రస్సంతా యెండ కాలంలో అనుకూలిస్తాయా?

ఆమాదిరిగానే పెద్దలకాలంలో పాత సంప్రదాయాలు సరిపోయేవేమో.

కాలంమారింది. ప్రజల్లో విజ్ఞానం యెక్కువైంది. ప్రతివిషయాన్నీ విమర్శించి స్వంతంగా యోచించుకొనే జ్ఞానం కలిగి, తన బాగోగులు తానే తెలుసుకొంటాడిప్పుడు పెద్దల అభిప్రాయాలతో యేకీభవించి గొర్రెదాటు దాటరు. సూక్ష్మంగా చెప్పాలంటే 'అప్పుడు చలికాలం' 'ఇప్పుడు యెండ కాలం.'

'సంఘాం' పుస్తకం పంపుతా చదువు. నీవు అంగీకరిస్తే మా అన్నయ్యను వప్పించడం నా భారం.

విశేషాలేమున్నాయ్. బాగా యోచించుకొని జవాబు వ్రాయి.

వదినవైతే సంతోషిస్తా!

సెలవా?

నీ శ్రేయోభిలాషి,

సరళ.


టెలిఫోన్: 2068 ప్రకటన టెలిగ్రామ్స్: "ఖోడే"

# ఖోడే.....వైన్స్

తీసుకోకపోయినట్లయితే మీరు దృఢంగా వుండలేరు, అంతేకాదు దినచర్య ప్రతిభావంతంగా వుండదు. సాఫీగా నడవదు.

ఇవి యిక్కడకు దిగుమతీ అయేవాటి అన్నిటితోనూ సమానమైనది. ఆనందంగానూ, ఉత్సాహకరంగానూ వుంటాయి. అతిశ్రేష్టమైన ఉత్పత్తి.

★ ఖోడేస్ ★

* రుబీ (పోర్ట్) వైన్
* వెర్మత్
* షెర్రీ
* కాక్టైల్స్ మొదలైనవి.

ఈ దిగువవాటికై అడగండి:

* క్వార్ట్ సైజు సీసాలలో దొరకును. యూరోపియనుల పర్యవేక్షణక్రింద
* చేతితో తాకకుండా తయారుచేయించినవి.

ఇంకా వివరాలకి, కావలసినవాటికీ యీ దిగువ అడ్రసుకు వ్రాయండి. పిలవండి.

**KHODAY RIBBON, CARBON AND ALLIED INDUSTRIES,**

38, Santhusapet :: Bangalore City.